HICON SERIES

CLASS 2 TERM-1

# తెలుగు భారతి

LESSON 3






CLICK HERE TO ACTIVATE

LESSON

# 3. తగిన మందు



అది ఒక పచ్చని అడవి. చెట్ల నిండా పచ్చటి ఆకులు, రంగు రంగుల పూలూ ఉన్నాయి. ఎన్నో చెట్లు, ఎన్నో పూలూ. అందుకే అడవి నిండా మంచి వాసన. గాలి ఎటు ఉంటే అటు మంచి వాసన. పువ్వుల్లో తేనె కోసం తేనెపిట్టలు తిరుగుతున్నాయి. తేనెపిట్టలకు పూలవాసనతోబాటు తేనె వాసన కూడా తెలుసు. అలా తేనె కోసం వెళ్ళే తేనెపిట్టలకు చిన్న పిల్లలు ఉన్నాయి. ఇవి గూటిలో ఉండి తల్లి ఎప్పుడు వస్తుందా, ఎప్పుడు ఆహారం పెడుతుందా అని లేత నోరు తెరిచి అరుస్తుంటాయి.

తేనెపిట్టల పిల్లలుండే అడవికి ఒక పిల్లి వచ్చింది. దానికి తేనెపిట్టల పిల్లలంటే చాలా ఇష్టం. చిన్నారి పిట్టలు తల్లికోసం అరుస్తూంటే పిల్లికి బాగా వినిపిస్తుంది. అప్పుడు చప్పుడు కాకుండా మెల్లిగా చెట్టెక్కి కళ్ళు మూసుకొని తన ముందరి కాళ్ళతో పిట్టల్ని తీసుకొని, నోట్లో వేసుకొని నములుతూ వెళ్ళిపోయేది. ఆహారంతో తల్లి పిట్ట గూటికి వచ్చి చూస్తే, ఒక్క పిల్లా ఉండేదికాదు. తల్లి పిట్ట ఎంతో ఏడ్చేది. అలా పిల్లి ప్రతిరోజూ ఒక తేనె పిట్ట గూటికి వచ్చి పిల్లల్ని తీసుకుపోవడం ఎవరికీ తెలిసేది కాదు. పిల్లి కాళ్ళు ఎప్పుడూ చప్పుడు చేయవు కదా అందుకని రాత్రి ఎవరికీ కనిపించకుండా ఉండేందుకు చీకట్లో మెరిసే తన కళ్ళను మూసుకుని గూటిలో తన కాలు పెట్టి కావలసినన్ని పిల్లల్ని తీస్తుంది.



పిట్టలన్నీ పిల్లికి ఎలాగైనా బుద్ధి చెప్పాలనుకొన్నాయి. పిట్టలకంటే పిల్లి పెద్దది కనుక ఏం చెయ్యాలా అని ఆలోచన చేశాయి. పిట్టల సమావేశానికి అన్ని పక్షులూ వచ్చాయి. అందులో అడవి కాకి కూడా ఉంది. కాకి ఒక ఉపాయం చెప్పింది. అందుకు సహాయం కూడా చేస్తానన్నది.

సాయంత్రం అయ్యింది. చీకటి పడుతోంది. పిట్టలన్నీ గూళ్ళు చేరాయి. ఆ సమయానికి కాకి చెట్లన్నీ తిరిగి పొడవాటి ముళ్ళు ఉన్న సన్నటి పుడకలను తెచ్చింది. పిల్లి తిరిగే ప్రాంతంలో చిట్టి పిట్టలగూళ్ళకి తిరిగి ఒక్కో పుడక ఇచ్చింది. దానితో ఏం చేయాలో చెప్పింది.

ఒక రోజు రాత్రి అడవి పిల్లి పెద్ద మామిడి చెట్టు ఎక్కింది. తేనె పిట్ట గూడు దగ్గరకొచ్చింది. గూటిలో చప్పుడు ఏమి వినిపించలేదు. పిట్టలు నిద్రపోతున్నాయనుకొన్నది. మెల్లిగా తన పాదంతో పిట్టలకోసం తడిమింది. అంతే.... పిల్లి పాదం కోసం ఎదురుచుస్తున్న పిట్ట, దాని పిల్లలూ కలిసి పొడవాటి ముల్లును సరిగ్గా పిల్లి పాదంలోకి కస్సుమని దించాయి. బాధతో పిల్లి నేలమీదికి దూకేసింది. నేలమీదికి దూకడం వల్ల ముల్లు ఇంకా బలంగా గుచ్చుకొంది. ముల్లు ఉన్న పుడకని తన పాదంనుంచి తీసెయ్యడానికి ఎంతో కష్టపడింది అడవి పిల్లి.





ఆరోజు నుంచీ పిల్లి పిట్ట గూళ్ళ జోలికి పోలేదు. పిట్టలు హాయిగా ఉన్నాయి.

## అభ్యాసము

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. అడవి నిండా మంచి ..........................
2. చిట్టి పిట్టలకు .......................... పిల్లలు ఉంటాయి.
3. చిట్టి చిట్టి .......................... అంటే అడవి పిల్లికి చాలా ఇష్టం.
4. పిట్టలన్నీ పిల్లికి ఎలాగైనా .......................... చెప్పాలనుకొన్నాయి.

**II. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. అడవి నుండి ఎలాంటి వాసన వస్తుంది ? తేనె పిట్టలకు ఏ వాసన తెలుసు ?
2. అడవి పిల్లికి ఏమంటే ఇష్టం ? అది పిట్టలను ఎలా తీసేది ?
3. పక్షులకు ఉపాయం చెప్పింది ఎవరు ?

**III. ఈ క్రింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. చీకటి | × ........................ | 2. ఎక్కింది | × ........................ |
| 3. కష్టము | × ........................ | 4. చిన్న | × ........................ |

**IV. ఈ క్రింది వాక్యాల్లోని తప్పులను '✗' గుర్తుతోను, ఒప్పులను '✓' గుర్తుతోను ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో గుర్తించండి.**

1. చీకటి పడే వేళకు పక్షులన్నీ గూళ్లకు చేరాయి. ( )
2. పిట్టదాని పిల్లలు కలిసి పొడవాటి ముల్లును దించినా పిల్లి చెట్టు నుంచి దూకలేదు ( )
3. పిట్టలులేని సమయంలో పిల్లి చెట్టు ఎక్కి చప్పుడు కాకుండా పిల్లల్ని తినేది ( )
4. పిట్టలకు అడవి కాకి సహాయపడతాననలేదు ( )